# క్రీడలతో మానసికోల్లాసం

14 October 2013

**రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఆర్టీసీ డిపో మేనేజరు శివరాం అన్నారు. స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో డాక్టర్ చలపతిరావు స్మారక షటిల్ పోటీలు నిర్వహించారు. రేపల్లె మెడికల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డబుల్స్ టోర్నమెంట్‌కు వైద్యులు వెన్నం రాధాకృష్ణమూర్తి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ముగింపు సమావేశం నిర్వహించారు. పోటీల్లో యరగళ్ల రవికుమార్, గోపి ప్రథమ, రామచంద్రన్, అనిల్ ద్వితీయ, మణికుమార్, రవితేజ తృతీయ స్థానాలు కైవసం చేసుకొన్నారు. వారితో పాటు సుబ్బారావు, శ్రీనివాసరావు, శివరాం, జగదీశ్ ప్రోత్సాహక బహుమతులు అందుకొన్నారు. కార్యక్రమంలో ఎంసీఏ సభ్యులు వైద్యులు వేజెళ్ల ప్రకాశరావు, కె.వాసుదేవరావు, ఎన్‌బీ.రాజేంద్రప్రసాద్, ప్రభల సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, బాపారావు, రామస్వామి, బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైద్యులు

# షటిల్ విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంసీఏ ఉపాధ్యక్షులు ప్రకాశరావు, వాసుదేవరావు

**రేపల్లెరూరల్, న్యూస్‌లైన్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని ఏపీఎస్ ఆర్టీసీ రేపల్లె డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యా శివరామ్ సూచించారు. మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వెన్నం రాధాకృష్ణమూర్తి ఆర్థిక సహకారంతో విజయదశమి పురస్కరించుకుని సోమవారం గుత్తికొండలక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో డాక్టర్ కేవీ చలపతిరావు స్మారక డబుల్స్ షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల ముగింపు సభలో డీఎం సుబ్రహ్మణ్యా శివరామ్ మాట్లాడుతూ సమాజసేవా కార్యక్రమాలతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఏంసీఏ పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. పోటీలలో రేపల్లె పాత డివిజన్‌లోని 50 జట్లు పాల్గొన్నాయి. యరగళ్ళ రవిబాబు, వి.గోపీ టీమ్‌కు ప్రథమ బహుమతి, రామ్‌చరణ్, అనిల్‌టీమ్‌కు ద్వితీయ బహుమతి, మణికంఠ, అడిగోపుల రవి టీమ్‌కు తృతీయ బహుమతి, దిలీప్, ముక్తేశ్వరరావులకు నాలుగో బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఎంసీఏ ఉపాధ్యక్షులు డాక్టర్ వేజళ్ళ ప్రకాశరావు, నిజాంపట్నం పశువైద్యాధికారి డాక్టర్ జగదీష్‌కుమార్, ఎంసీఏ సభ్యులు డాక్టర్ వాసుదేవరావు, ఎన్‌బీ రాజేంద్ర ప్రసాద్, ప్రబల సుబ్రహ్మణ్యం, కె.రత్నాకరబాబు, వడ్లమూడి సాంబశివరావు, కె.సాయిప్రసాద్, వి.వెంకటేశ్వరరావు, కె.సుబ్బారావు, వి.లక్ష్మీనారాయణ, వి.రాధాకృష్ణ, కేవీ సుబ్బారావు, ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. 

14 October 2013